# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21-05-2018.**

## <u>పిల్లల్ని ఎత్తుకుపోయే ముఠా సంచరిస్తున్నట్లు వస్తున్న వదంతులను నమ్మవద్దు</u>

గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో పిల్లల్ని ఎత్తుకుపోయే ముఠా సంచరిస్తున్నట్లు, పిల్లల్ని చంపేవారు వస్తున్నారంటూ, ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు సంచరిస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా వస్తున్న పుకార్లను ప్రామాణికంగా తీసుకుని కొంత మంది ప్రజలు రాత్రి సమయాల్లో గన్నవరం పరిసర గ్రామల్లో కాపలాలు కాస్తూ మరియు కర్రలు, కత్తులతో వీధుల్లో సంచరిస్తూ అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపై భౌతిక దాడులు చేస్తున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి రావడంతో పాటు ది.21.05.2018న కొన్ని పత్రికల్లో వార్తలు రావడం జరిగింది.

ఈ విషయంపై పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విచారణ చేపట్టిన గన్నవరం పోలీసులు పరిసర ప్రాంతంలో విచారణ చేపట్టడం జరిగింది. విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణ కోసం రాత్రి మరియు పగటి గస్తీని, పెట్రోలింగ్ తనిఖీలను పటిష్టంగా అమలు చేయడం జరుగుతుంది. పిల్లలను ఎత్తుకు పోవడం లేదా చంపటం వంటి సంఘటనలు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోనే కాగా రాష్ట్రంలో ఎక్కడా జరుగలేదు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పోస్టులలో ఏమాత్రం నిజం లేదు. ఇవి పూర్తిగా పుకార్లు మాత్రమేనని చైతన్యవంతులైన ప్రజలు అవగాహనతో గ్రహించాలి.

సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకుని కొంత మంది వ్యక్తులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అభద్రతా భావం మరియు భయాందోళనలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ తరహా తప్పుడు సందేశాలతో ప్రజలను ప్రక్కదారి పట్టించవద్దని, భయాందాళనకు గురిచేయవద్దని మనవి.

ఈ నేపథ్యంలో వస్తున్న పుకారులను నమ్మవద్దని ది.21.05.2018న విజయవాడ నగర లా అండ్ ఆర్డర్-1 డి.సి.పి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐ.పి.ఎస్ గారు ఆద్వర్యంలో ఈస్ట్‌జోన్ ఏ.సి.పి, గన్నవరం ఇన్‌స్పెక్టర్ మరియు పోలీస్ సిబ్బంది చెన్నుపల్లి వారి గూడెంనందు గ్రామ ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.

కావున ఇటువంటి పూకార్లు నమ్మి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అమాయకులపై భౌతిక దాడులు చేయడం చట్టరీత్యా నేరం. ఒక వేళ ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఎదురైతే డయల్ 100కు గానీ లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

-- xx --